# బీఆర్ఎస్‌కు అండగా నిలువాలి



శామీర్‌పేట:అలియాబాద్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి జగదీశ్‌గౌడ్, పార్టీ శ్రేణులు




మహిళా సమ్మేళనంలో పాల్గొన్న మేయర్ జక్కు వెంకటరెడ్డి, డాక్టర్ ప్రీతిరెడ్డి, డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్

- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- పీర్జాదిగూడలో మహిళా సమ్మేళనం
- పాల్గొన్న మేయర్,డాక్టర్ ప్రతీరెడ్డి
- నియోజకవర్గంలో జోరుగా గులాబీ ప్రచారం



మహిళా సమ్మేళనంలో పాల్గొన్న మహిళలు

**పీర్జాదిగూడ, నవంబర్8:** బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలువాలని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని మరో మారు భారీ మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ చామకూర ప్రీతిరెడ్డి, పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కు వెంకట్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం పీర్జాదిగూడలో స్థానిక మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో మహిళా సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్‌లో పాటు డాక్టర్ ప్రీతిరెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. ఆడబిడ్డల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మరోసారి భారీ మెజార్టీతో మల్లారెడ్డి గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అనంతరెడ్డి, కౌడె పోచయ్య, మదుసూధన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కీసరలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేశ్



ఘట్‌కేసర్ రూరల్ : చౌదరిగూడలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్

# బల్దియా..అభివృద్ధి భళా

- మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత
- గల్లిగల్లీలో సీసీ రోడ్డు సౌకర్యం
- రోడ్లకు భారీగా వ్యయం
- ప్రజల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం

**మేడ్చల్, నవంబరు 4:** 'ఖాయా పియా బల్దియా చల్ గయా' అనే నానుడి ఉమ్మడి రాష్ట్రంలో ఉండేది. స్వరాష్ట్రంలో ఆ నానుడికి కాలం చెల్లింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు బలోపేతం అయ్యాయి. ప్రభుత్వ నిధులతో తోడు సొంత నిధులతో మున్సిపాలిటీల్లో అభివృద్ధి పరుగులు పెడుతుంది. నగర శివారులో విస్తరించి, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మేడ్చల్ నియోజకవర్గానికి ఉపాధి కోసం రాష్ట్రంలోని నలుమూలల నుంచి కాక వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి నిమిత్తం భారీగా జనాలు తరలివస్తున్నారు. అందులో భాగంగా రూ.కోట్లాది రూపాయల వ్యయంతో సీసీ, బీటీ రోడ్లు నిర్మించడంతో నాటి ఇక్కట్లు తొలగిపోయాయి.

### కష్టాలు దూరం

మేడ్చల్ నియోజకవర్గంలో బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ కార్పొరేషన్‌లతో పాటు మేడ్చల్, గుండ్లపోచంపల్లి, ఘట్‌కేసర్, తూంకుంట, పోచారం, దమ్మాయిగూడ, నాగారం మున్సిపాలిటీలు ఉన్నాయి. తెలంగాణ రాక ముందు నగర శివారులో ఉన్నప్పటికీ పాలకులు పట్టించుకున్న పాపానపోలేదు. ఏ వీధిలో చూసినా గుంతల పడిన రోడ్లు దర్శనమిచ్చేవి. తొమ్మిదిన్నరేండ్లలో మున్సిపాలిటీల రూపురేఖలు మారిపోయాయి. వీధి వీధిన సీసీ రోడ్లు దర్శనమిస్తున్నాయి. భారీ వర్షాలు కురిసినా ప్రయాణానికి ఇబ్బందులేవు.

### విలీన పంచాయతీలకు మహర్దశ



మేడ్చల్ మున్సిపాలిటీ చంద్రానగర్‌లో నిర్మించిన సీసీ రోడ్డు



దమ్మాయిగూడ 7వ వార్డు ప్రగతినగర్ సీసీరోడ్డు వేసిన దృశ్యం

బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధిని కాంక్షించి, పంచాయతీలను మున్సిపాలిటీలు, కార్పొరేషన్లుగా మార్చింది. అందులో భాగంగా పెద్ద పంచాయతీలను మున్సిపాలిటీ కేంద్రంగా, పక్కన ఉన్న పంచాయతీలు, అనుబంధ గ్రామాలను విలీనం చేశారు.మేడ్చల్ మున్సిపాలిటీని తీసుకుంటే గిర్మాపూర్ గ్రామాన్ని విలీనం చేశారు. గుండ్లపోచంపల్లిలో పూడూరు దాని అనుబంధ గ్రామం అర్కెలగూడ, గౌడవెల్లి పంచాయతీ బాసరేగడి, జ్ఞానాపూర్, కండ్లకోయ, సుతారిగూడలను విలీనం చేశారు. అలాగే తూంకుంట, ఘట్‌కేసర్, పోచారం, నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలు, పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో పక్కన ఉన్న పంచాయతీలను విలీనం చేశారు. దీంతో ఆయా గ్రామ పంచాయతీలు రూపురేఖలు మారాయి. ఒక్కో గ్రామంలో రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు రోడ్ల నిర్మాణం కోసం వెచ్చించారు.



తూంకుంట మున్సిపాలిటీలో నిర్మించిన సీసీ రోడ్డు

| మున్సిపాలిటీ | సీసీ/బీటీ రోడ్లు (కిలో మీటర్లు) | చేసిన వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|
| బోడుప్పల్ | 71.5 | 65.5 |
| పీర్జాదిగూడ | 35.50 | 23.05 |
| జవహర్‌నగర్ | 51.2 | 62 |
| మేడ్చల్ | 120 | 15 |
| గుండ్లపోచంపల్లి | 20.27 | 10.10 |
| తూంకుంట | 23 | 12 |
| నాగారం | 11 | 8 |
| దమ్మాయిగూడ | 8.2 | 4.34 |
| ఘట్‌కేసర్ | 5.90 | 2.68 |
| పోచారం | 6.20 | 5.90 |

### మా కాలనీకి ప్రాధాన్యం పెరిగింది..



మా కాలనీ 11 ఏండ్ల క్రితం ఏర్పడింది. కానీ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉండేది. మున్సిపాలిటీలు ఏర్పడిన తర్వాత సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభమైంది. ఇప్పుడు కాలనీ అంతటా రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం కల్పించారు. దీంతో అప్పుడు పడిన ఇబ్బందులు తొలగిపోయాయి. కాలనీకి ప్రాధాన్యత పెరిగింది. చాలా మంది ఇక్కడ ఉండటానికి ఇష్ట పడుతున్నారు.

**-శ్వేత, చంద్రారెడ్డినగర్, మేడ్చల్**

### ఇబ్బందులు తొలగిపోయాయి..



మా కాలనీలో ఆరేడేండ్ల క్రితం ఏర్పడింది. అప్పటి నుంచి కాలనీలో రోడ్లు సరిగా లేకపోవడంతో చాలా ఇబ్బంది పడాల్సి వచ్చేది. గుంతలమయమై మట్టి రోడ్లపై వెళ్లడం కష్టంగా ఉండేది. వర్షా కాలమైతే చెప్పనవసరం లేదు. రోడ్లు బురదమయంగా మారి నడవలేక పోయేవాళ్లం. కాలనీలో అన్ని వీధులకు సీసీ రోడ్లు వేయడంతో ఇబ్బందులు తొలగిపోయాయి.

**-శ్రీనివాస్, వీఎస్ఎన్‌హోమ్స్ కాలనీ, దమ్మాయిగూడ**



మేడ్చల్ కలెక్టరేట్: దమ్మాయిగూడలో ఎన్నికల ప్రచారంలో సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న కౌన్సిలర్ పావని నరేందర్‌రెడ్డి



మేడ్చల్ కలెక్టరేట్: నాగారం 9వ వార్డులో ప్రచారంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలను అందజేస్తున్న బీఆర్ఎస్ నేత సుధాకర్ రెడ్డి, నాయకులు



ఘట్‌కేసర్ రూరల్ : అవుషాపూర్‌లో ప్రచారం చేస్తున్న కొండల్ రెడ్డి తదితరులు



శామీర్‌పేట:నాగిశెట్టిపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ కృపాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు.